# సేవ చేసేందుకు చేయూతనివ్వండి..

- సేవ చేసేందుకు చేయూతనివ్వండి..
- పార్లమెంట్‌లో సామాన్యుల గొంతుకనవుతా..
- అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించండి
- ఖమ్మం స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి నిలుస్తా..
- ప్రతి ఒక్కరికీ ఉచిత విద్య, వైద్యం అందించాలన్న సంకల్పంతో ముందుకు..
- పదేండ్లుగా ప్రజల కష్టాలను ఒక న్యాయవాదిగా కండ్లారా చూశా..
- కొత్తగూడెం పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది , ఖమ్మం పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి కటుకోజ్వల నాగేశ్వరరావు



**కొత్తగూడెం, ఫిబ్రవరి15 :**

ప్రజలకు సేవ చేసేందుకు చేయూతనివ్వాలని, ఓటు వేసి ప్రజల పక్షాన నిలిచేందుకు అండగా నిలవాలని, సువిశాల భారతదేశంలో విద్య, వైద్యం సవ్యంగా అందడం లేదని, సామాన్యుడు వీటిని కొనుక్కోవాల్సిన దుస్థితి దాపురించి ఆర్థిక భారంతో నలిగిపోతున్నాడని ఒక్క అవకాశం ఇస్తే ప్రజలకు వీటిని ఉచితంగా అందించడమే కాకుండా ప్రభుత్వానికి విన్నవిస్తానని, అవసరం అయితే న్యాయస్థానాల ద్వారా ఒక న్యాయవాదిగా వీటిని ఉచితంగా అందించేందుకు శక్తిమేరకు శ్రమిస్తానని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది, ఖమ్మం పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి కటుకోజ్వల నాగేశ్వరరావు కోరారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎంపీ ఎన్నికల్లో ఒక్క ఛాన్స్ ఇస్తే రైతులకు మద్దతు ధర, మెరిట్ ఆధారంగా ప్రభుత్వ ఉద్యోగాల నియామకం, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా కాంట్రాక్ట్ ఉద్యోగులకు వేతనాలు ఇవ్వడం, మూతబడ్డ పరిశ్రమలు పునరుద్ధరణ, మేక్ ఇన్ ఇండియాలో భాగంగా ప్రతి మండలంలో ఒక పరిశ్రమ ఏర్పాటు చేసేలా చూడడం, బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటుతో పాటు కొత్తగూడెంలో ఎయిర్ పోర్టు వంటి వాటిని నెలకొల్పేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజల కష్టాలను న్యాయవాదిగా కండ్లారా చూశానని, ప్రజల సమస్యలను తమ సమస్యలుగా భావించే వారికి అవకాశం ఇవ్వాలని, ప్రజాస్వామ్యంలో కల్పించిన ఓటు హక్కును అమ్ముకోకుండా దేశ భవిష్యత్తును నిర్ణయించేగా ఉండాలని, అందుకు సరైన వారికి ఓటు వేయాలని, ఉన్నత విద్యావంతుడిగా తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రముఖ న్యాయవాది, ఖమ్మం పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి కటుకోజ్వల నాగేశ్వరరావు కోరారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే బరిలో నిలిచి సొంత ఖర్చులతోనే ప్రజల మధ్యలోకి ప్రచారం నిమిత్తం వెళ్లానని, ప్రజల నుంచి కూడా మంచి ఆశీర్వాదం లభించిందని, వారందరికీ ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని, ఈ సారి 2024లో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో స్వతం త్ర్య అభ్యర్థిగా బరిలో నిలవబోతున్నానని, ప్రజల సమస్యలను పార్లమెంట్‌లో వినిపించేందుకు చేయూ తనిచ్చి ఓటు వేయాలని, ఖమ్మం పార్లమెంట్ పరిధిలో ఉన్న7 నియోజకవర్గాలలో ప్రచారం చేయాల్సి ఉండగా, మధ్య తరగతి కుటుంబానికి చెందిన వాడిని కావడంతో అధిక ఆర్థిక భారం పడుతున్న దృష్ట్యా ప్రచారం నిమిత్తం చేయూతనివ్వాలని, ఆర్థిక చేయూతనివ్వదలచిన వారు ఫోన్ పే నెంబర్ **9396468694**కు సహాయం చేయాలని కోరారు.